

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

శనివారం 02, ఆగస్టు 2025 పేజీలు - 8


యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లోని స్టేజ్-1లోని

# 800 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం కలిగిన ఒకటవ యూనిట్‌ను జాతికి అంకితం

- హాజరైన రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్







**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

ఈ డిసెంబర్ చివరి నాటికి యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లోని అన్ని యూనిట్లను పూర్తిచేసి 2026 జనవరి నుండి పూర్తిస్థాయిలో విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి బట్టి విక్రమార్క మల్లు తెలిపారు. ఇందుకుగాను నిర్దేశించిన క్యాలెండర్ ప్రకారం పని చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇదివరకే రూపొందించిన క్యాలెండర్‌ను తూ.చా తప్పకుండా పాటించాలన్నారు. శుక్రవారం ఆయన రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అట్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిలతో కలిసి నల్గొండ జిల్లా, దామరచర్ల మండలం, వీర్లపాలెం వద్ద ఉన్న యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్లో 800 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం కలిగిన స్టేజ్ -1లోని ఒకటవ యూనిట్ జాతికి అంకితం చేశారు. అంతేకాక 970 కోట్ల రూపాయలతో వైటిపిఎస్ ఆవరణలో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ టౌన్షిప్ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే వనమహోత్సవం కింద మొక్కలు నాటారు. అనంతరం వైటిపిఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ నిర్దేశించిన సమయంలోగా అన్ని యూనిట్ల ద్వారా విద్యుత్ అందించేందుకు వైటిపిఎస్ అధికారులు పనులను ప్రాధాన్యత క్రమంలో విభజించుకోవాలన్నారు. సంవత్సర కాలంలోనే స్టేజ్ వన్‌లోని రెండు యూనిట్లను పూర్తి చేసి విద్యుత్ అందించడం పట్ల ఆయన వైటీపీఎస్ అధికారులు, సిబ్బందిని అభినందించారు . డిసెంబర్లో గా అన్ని యూనిట్లను పూర్తి చేసి జనవరి 1 ,2026 నుండి. పూర్తి స్థాయిలో విద్యుత్ అందించేలా సమయాన్ని, అన్ని జాగ్రత్తలు పాటిస్తూ

మిగతా 3లో

ఉద్యోగం చేసే చోట, పని ప్రదేశంలో

# మహిళలను గౌరవించాలి..

## మహిళా ఉద్యోగులపట్ల వేధింపులకు పాల్పడితే చర్యలు తప్పవు

## మహిళా వేధింపులపై డయల్ 100, షీటీమ్ పోలీసుకు ఫిర్యాదు చేయాలి : జిల్లా ఎస్పీ నరసింహ



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : పని ప్రదేశంలో, ఉద్యోగం చేసే చోట మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ కె నరసింహ శుక్రవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. మహిళలకు భద్రత, బరోసా కల్పించడం అందరి బాధ్యత అన్నారు. మహిళలను గౌరవించడం మన సాంప్రదాయం, వారి ఎదుగుదలకు తోడ్పాటు ఇవ్వాలి, మహిళా సాధికారత సమాజానికి మంచిది అని ఎస్పీ పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారు. కాలం, సమయం లెక్కచేయక పని చేస్తున్నారని వివరించారు. కుటుంబాన్ని పిల్లలను సరిదిద్దడంలో తల్లిగా మహిళ తన బాధ్యతను సక్రమంగా నెరవేరుస్తున్నది, అలాంటి మహిళ సమాజంలో ఏదోరకంగా వేధింపులకు గురవుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసు శాఖ మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు, బ్యాంక్‌లు, మార్కెట్‌లు, ప్రభుత్వ ప్రైవేటు సంస్థలు, ఫ్యాక్టరీలు, కూలీ ప్రదేశాలు ఇలా ఎక్కడైనా మహిళలు పనిచేసేచోట మహిళలను వేధించిన, ఇబ్బందులకు గురిచేసిన అపహస్యం చేసినా, కించపరిచినా చట్టపరంగా చర్యలు ఉంటాయన్నారు. వేధింపులకు సంబంధించి డయల్ 100కు, జిల్లా షీ టీమ్ పోలీసు 8712686056 కు ఫిర్యాదు చేయాలని కోరారు.

# చొల్లేరులో పర్యటించిన జిల్లా కలెక్టర్





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు శుక్రవారం యాదగిరిగుట్ట మండలం పర్యటించారు. గ్రామంలో పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో గొర్రెలకు వాపు నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆకస్మికంగా చొల్లేరు గ్రామాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు అక్కడికి వెళ్లి గొర్రెలకు టీకాలు వేస్తున్న తీరును పరిశీలించారు. గొర్రెలకు ఎటువంటి వ్యాధులు వస్తున్నాయి. వాటికి వస్తున్న వ్యాధులను నివారించేందుకు టీకాలు, మందులు సకాలంలో అందిస్తున్నారా లేదా అని పశు వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా అక్కడే ఉన్న గొర్రెల కాపరి లక్ష్మయ్య గొర్రెలకు టీకాలను వేయడానికి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనను గొర్రెల పెంపకంపై పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. గొర్రెలకు ఎలాంటి రోగాలు వస్తున్నాయి. వాటి నివారణకు తీసుకుంటున్న చర్యలు ఏమిటి అని జిల్లా కలెక్టర్ ఆయనను పలు అంశాలు అడిగి తెలుసుకున్నారు. గొర్రెల పెంపకం ఎలా ఉంది. గిట్టుబాటు అవుతుందా అంటూ పలు విషయాలు ఆరా తీశారు. ఆయన వెంట పలువురు అధికారులు, సిబ్బంది, పశు వైద్య శాఖ అధికారులు ఉన్నారు.

# 800 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం కలిగిన ఒకటవ యూనిట్‌ను జాతికి అంకితం

(మొదటిపేజీ తరువాయి)

పని చేయాలన్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి ప్రోటోకాల్ ను పాటించాలని ,అంతేకాక యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్లో అన్ని సౌకర్యాలు బాగున్నాయనే విధంగా అభివృద్ధి చేయాలని ,అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాల ,ఆస్పత్రులు నిర్మించి పరిసర ప్రాంతాల ప్రజలకు మేలు జరిగేలా చూడాలని చెప్పారు. పవర్ ప్లాంట్ ఆవరణలోని డిఏవి పాఠశాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు అధికారులు ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల ను పవర్ ప్లాంట్ లో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .అదేవిధంగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు కూడా పనికొచ్చే విధంగా ఆసుపత్రి నిర్మాణం, అంబులెన్స్ ఏర్పాటు చేయాలన్నారు. బొగ్గు లారీలు ,బూడిద లారీలతో రోడ్లు దెబ్బతిన్న కారణంగా సిసి రోడ్లను మంజూరు చేయడం జరిగిందని ,యుద్ధ ప్రాతిపదికన సిసి రోడ్ల నిర్మాణాన్ని పూర్తిచేయాలని, ఇందుకు సంబంధించి నష్టపరిహారం, భూసేకరణకు సంబంధించిన పనులు సైతం వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ తాను పార్లమెంటు సభ్యుడిగా ఉన్న సమయంలోనే విష్ణుపురం డబుల్ రైల్వే లైన్ మంజూరు కావడం జరిగిందని, అయితే ఇప్పటివరకు పనులు పూర్తికాలేదని, త్వరితగతిన పనులు పూర్తి చేయాలని చెప్పారు. 93 కిలోమీటర్ల డబుల్ లైన్ రైల్వే పనులకు సరైన నిధులు కేంద్ర ప్రభుత్వం నుండి రానందున ఆలస్యం అవుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రహదారుల పూర్తికి 280 కోట్ల రూపాయలు మంజూరు చేయడమే కాక క్లియరెన్స్ ఇచ్చినట్లు తెలిపారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేసినప్పటికీ సామాజిక బాధ్యతగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ప్రాజెక్టు నుండి ఎలాంటి సహకారం అందించడం లేదని తెలిపారు. రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో సిఎస్ఆర్ కింద నిధులు విడుదల చేశామని, ప్రస్తుత ప్రభుత్వం వచ్చిన తర్వాత 10 కోట్ల రూపాయలు ఇచ్చినట్లు తెలిపారు. వై టి పి ఎస్ లోని అన్ని విభాగాలలో లాగ్ బుక్ ఆన్లైన్లో నమోదు తప్పనిసరిగా చేయాలని, ప్రతి ఉద్యోగి కార్డుతోనే యాక్సెస్ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని, అన్ని యూనిట్ల లో పాటించే ప్రోటోకాల్ ను పై చార్ట్ లు ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు ప్రోటోకాల్ అప్డేట్ చేయాలని, పాఠశాల ఆస్పత్రుల ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అన్ని యూనిట్లను నిర్దేశించిన ప్రకారం డిసెంబర్లో గా పూర్తి చేసి వచ్చే సంవత్సరం జనవరి ,ఫిబ్రవరి నాటికి అనుకున్న స్థాయిలో విద్యుత్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్ర జెన్కో సిఎండి డాక్టర్ హరీష్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వైటీపీఎస్ ప్రస్తుత పరిస్థితిని వివరించారు. వైటీ పీఎస్ కు సంబంధించి రెండు యూనిట్లను పూర్తి చేయడం జరిగిందని, స్టేజి -2లో ఉన్న మూడు యూనిట్లు ఇదివరకే నిర్దేశించిన క్యాలెండర్ ప్రకారం పూర్తి చేయడం జరుగుతుందని, కంట్రోల్ యూనిట్లు, రైల్వే లైన్, ఇతర పనులపై ఆయన వివరాలు తెలియజేశారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ వై టి పి ఎస్ లోని యూనిట్ వన్ ద్వారా 800 మెగావాట్ల విద్యుత్తు అందించే యూనిట్ ను జాతికి అంకితం చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. జనవరి 21 2025 న రెండవ యూనిట్ ను జాతికి అంకితం చేశామని, స్టేజ్ వన్ లోని అన్ని యూనిట్లు పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేస్తుండగా ,స్టేజి- 2 కు సంబంధించిన యూనిట్లలో టార్గెట్ ఏర్పాటు చేసుకొని, డిసెంబర్ నాటికి పూర్తి చేసేందుకు జనవరి 26 నుండి పూర్తిగా అంకితం చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.గత ప్రభుత్వం రెండు సంవత్సరాలు వైటిపిఎస్ కు సంబంధించిన పర్యావరణ అనుమతులను క్లియరెన్స్ తీసుకురాక పోవడం వల్ల రెండు సంవత్సరాలు ప్రాజెక్టు పనులు ఆలస్యం అయ్యాయని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక సమయాన్ని నిర్దేశించుకొని అనుకున్న కార్యాచరణ ప్రకారం సంవత్సరం, నెల, వారానికి చేయాల్సిన పనులపై క్యాలెండర్ ప్రకారం ముందుకు వెళ్లి సంవత్సర కాలంలోని రెండు యూనిట్లు పూర్తి చేయడమే కాక, ఈ డిసెంబర్ నాటికి తక్కిన యూనిట్లు పూర్తి చేసేందుకు ముందుకు వెళు తున్నట్లు తెలిపారు .విద్యుత్ యూనిట్ పనులు ఆలస్యం కావడం వల్ల ప్రజలపై పడే భారాన్ని తగ్గించాలని క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నామని అన్నారు. విద్యుత్ ఉత్పదనతో పాటు, వైటిపిఎస్ లో అన్ని వసతులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాల ఏర్పాటు, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ఆస్పత్రి, అంబులెన్స్ సేవలు ఏర్పాటు చేస్తున్నామని, సిబ్బందికి క్వార్టర్స్ కట్టిస్తున్నామని, ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా ముందుకెళ్తున్నట్లు చెప్పారు. రహదారులు దెబ్బ తినకుండా సిసి రోడ్డు పనులు మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు. భూములు కోల్పోయిన వారికి గత ప్రభుత్వం పరిహారాన్ని గాలికి వదిలేస్తే తాము ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించి ఉద్యోగాలు, పునరావాస కల్పన చేస్తున్నమని, పులిచింతల కింద చిట్యాల మండలంలో నష్టపోయిన రైతులకు కూడా ఉద్యోగాలు , పరిహారం అందజేస్తున్నట్లు వెల్లడించారు. శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్ ,నెల్లికంటి సత్యం, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, హైడల్ డైరెక్టర్ బాలరాజు, కోల్ డైరెక్టర్ నాగయ్య, థర్మల్ డైరెక్టర్ వై. రాజశేఖర్ రెడ్డి ,జెన్కో సివిల్ డైరెక్టర్ అజయ్, జెన్కో హెచ్ఆర్ డైరెక్టర్ వి. కుమార్ రాజు తోపాటు, వైటీపీఎస్ పర్యవేక్షక ఇంజనీర్, ఇతర ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### ఘనంగా బిఆర్ఎస్ పురపాలక కన్వీనర్

# బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి జన్మదిన వేడుకలు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ పురపాలక కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు స్థానిక టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆయనతో కేక్ కట్ చేయించి టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శాలువాలతో పూలదండలతో సత్కరించారు. మైనార్టీ నాయకులు ఇబ్రహీం పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాడూరి పరమేష్, చిన్నం బాలరాజు, టౌన్ యువత అధ్యక్షులు తోర్పునూరి నర్సింహా, ఆరుట్ల లింగ స్వామి, వలందాసు సతీష్, గజేంద్ర, శంకర్ రెడ్డి, ముషీర్, ఢిల్లీ శంకర్ రెడ్డి, నలపరాజు రమేష్, తూర్పునూరి మల్లేష్ గౌడ్, చెవగోని మహేష్ గౌడ్, మెట్టు మహేశ్వర్ రెడ్డి, మలిగే బాలక్రిష్ణ, పిల్లలమర్రి సాయికుమార్, రాకేష్ పాల్గొన్నారు.

# కామ్రేడ్ కాచం క్రిష్ణమూర్తి 19వ వర్ధంతి



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః కామ్రేడ్ కాచం క్రిష్ణమూర్తి 19వ వర్ధంతి సందర్భంగా సిపిఎం మండల, పురపాలక కమిటిల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు బూరుగు క్రిష్ణా రెడ్డి, జిల్లా కమిటి సభ్యులు ఎండి పాష మాట్లాడుతూ.. నిజాం కాలంలో బాంచన్ దొర కాల్మొక్త అనే దానికి వ్యతిరేకంగా పోరాటం చేసి తెలంగాణ రైతంగా సాయిద పోరాటంలో వహించిన నాయకులు అని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేశారన్నారు.కార్యక్రమంలో ఎ నందీశ్వర్, బి దాసు, బి యాదయ్య, కె శ్రీనివాస్, ఎన్ మహేష్, సి నర్సింహ, సి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బాలాజీ రామక్రిష్ణ దేవాలయంలో భక్తి శ్రద్ధలతో కుంకుమార్చన



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః వలిగొండ రోడ్డులోగల శ్రీ బాలాజీ రామ క్రిష్ణ దేవాలయంలో శ్రీ ఉమెన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కుంకుమార్చన చేశారు. కార్యక్రమంలో శ్రీ ఉమెన్స్ క్లబ్ ఆర్గనైజర్ ఎడ్ల హిమబిందు, సభ్యులు బసిరెడ్డి అరుణ, సామినేని దీపిక, దింటకుర్తి నాగలక్ష్మి, రాచకొండ శ్రీలత, ఎడ అక్షయ, మహిళ భక్తులు, దేవస్థానకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మోడల్ స్కూల్

# అవుట్సోర్సింగ్ ఉద్యోగుల పెన్ డౌన్



నేరడుగొమ్ము, మేజర్‌న్యూస్ : నేరడుగొమ్ము మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల పొరుగు సేవల సిబ్బంది పెన్ డౌన్ ప్రకటించారు.తెలంగాణ వ్యాప్తంగా 194 మోడల్ స్కూళ్లలో అవుట్సోర్సింగ్ (పొరుగు సేవల) ఉద్యోగులుగా పనిచేస్తున్న ఫిజికల్ డైరెక్టర్ శ్రీను,కంప్యూటర్ ఆపరేటర్ సునీత,నైట్ వాచ్ మెన్ శ్రీను, అటెండర్ విజయ లకు గత ఆరు నెలలుగా జీతాలు లేక మా కుటుంబాలను పోషించడం, జీవించడం కష్టంగా మారింది. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి మానవతా హృదయంతో పెండింగ్ జీతాలను విడుదల చేసి ప్రతి నెల వచ్చే విధంగా చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మోడల్ స్కూల్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులు పెన్ డౌన్ చేసి ధర్నా నిర్వహించారు.ఆరు నెలల జీతాలు వచ్చేవరకు మా ధర్నా కొనసాగుతుందని అన్నారు. సోమవారం నుండి ధర్నా ఉదృతం చేస్తామన్నారు. నేరడుగొమ్ము ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కొర్ర శిరీషకి పెన్‌డౌన్ చేస్తున్నట్లు పొరుగు సేవల సిబ్బంది శ్రీను,సునీత,విజయ, శ్రీను కలిసి వినతి పత్రం ఇచ్చారు.

### నేరడుగొమ్ము ఆదర్శ పాఠశాలలో

# అడ్మిషన్స్ కొరకు దరఖాస్తుల ఆహ్వానం



నేరడుగొమ్ము, మేజర్‌న్యూస్ : 2025-26 విద్యా సంవత్సరానికి తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ నేరడుగొమ్ములో ఆరవ తరగతి నుండి పదవ తరగతి, ఇంటర్ ప్రథమ సంవత్సరం లో ప్రవేశం కోసం ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ కొర్ర శిరీష ఒక ప్రకటనలో తెలిపారు.మోడల్ స్కూల్ లో ఎం.పి.సి, బైపిసి, ఎంఇసి, సిఇసి ఇంగ్లీష్ మీడియం ప్రతి గ్రూప్‌కి 40 సీట్లు కలవు. ఆయా గ్రూప్‌లలో సీట్లు కలవు,బాలికలకు ఉచిత హాస్టల్ వసతి కలదని తెలిపారు. కావున విద్యార్థులు చివరి తేదీ 20/08/2025 వరకు జాయిన్ కాగలరని అన్నారు.

# శిశువు ఆరోగ్యానికి తల్లి పాలు అత్యంత ముఖ్యం

### మునుగోడు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు

మునుగోడు, మేజర్‌న్యూస్ : శిశువు ఆరోగ్యానికి తల్లి పాలు అత్యంత ముఖ్యం అని మునుగోడు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు అన్నారు.శుక్రవారం పట్టణ కేంద్రంలోని అంగన్వాడి కేంద్రం2లో తల్లి పాలు వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని అంగన్వాడి కేంద్రంలో ఉన్న పిల్లలందరికీ పోషణ అభియాన్ లో భాగంగా 20 పలకలను తన సొంత ఖర్చులతో అందజేసి అక్షరాభ్యాసం నిర్వహించారు. ఆగస్టు 1 నుంచి 7 వరకు నిర్వహించే తల్లి పాల వారోత్సవాలను ప్రాముఖ్యతను వివరించారు.ప్రసూతి తరువాత మాతృ స్త్రీలకు శిశువులకు తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శివేష టీచర్ పద్మ ఆయా పద్మ, ప్రీ స్కూల్ పిల్లలు తల్లులు పాల్గొన్నారు.



# శ్రీ చైతన పాఠశాలలో ఘనంగా మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు

## – ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సతీష్



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ పట్టణంలోని వలిగొండ రోడ్డు నందు శ్రీ చైతన్య పాఠశాలలో శుక్రవారం శ్రీ మహంకాళి అమ్మవారి బోనాల పండుగ అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఉత్సవాలలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి విద్యార్థులు బోనాలతో ఊరేగింపులో, పోతరాజుల ఆటలు, సాంప్రదాయ డప్పులు, వాయిద్యాలు, జానపదలతో పండుగ మాదిరిగా జరిపారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం టి సతీష్ మాట్లాడుతూ.. తెలంగాణ సాంప్రదాయలపై బోనాల పండుగ విశిష్టతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ శ్వేతా బన్స్ మాట్లాడుతూ.. తెలంగాణ సాంప్రదాయన్ని నిలబెట్టాలని ఉద్దేశంతో నే పాఠశాలలో నిర్వహించినట్లు తెలిపారు. ఆర్ఐఎం వెంకటరెడ్డి, కోఆర్డినేటర్ రఘువంశీ, కామేశ్వరి ప్రీతి, ఏవో గోపిచంద్ , డి దుర్గాప్రసాద్, ప్రైమర్ ఇన్చార్జ్ పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిభా గాంధీ పాఠశాల మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే

## అభివృద్ధి పనులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల పాఠశాల అభివృద్ధి కొరకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన సొంత డబ్బులతో బాలికలకు తరగతి గదులు, ప్రహరీగోడ, టాయిలెట్ సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చి పనులను వేగవంతం చేశారు. శుక్రవారం కాంగ్రెస్ నాయకులు పాఠశాలను సందర్శించి జరుగుతున్న పనుల అభివృద్ధి పురోగతిని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వసతి గృహ బాలికలకు ఇబ్బంది కలగకుండా రాజగోపాల్ రెడ్డి మాట ఇచ్చి మడమతిప్పలేదని వారు కొనియాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న నిరుపేదలకు కష్టం వచ్చిందంటే చాలు చెల్లించే తత్వం ఆయనకు ఉన్నదని రాజన్న నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే ఇంతటి అభివృద్ధిని చూస్తున్నామని రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తే నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని ఈ సందర్భంగా వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ , నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్ రావు, మర్రిగూడ మాజీ సర్పంచ్ మాస నీలిమా చంద్రశేఖర్, నీలకంఠ రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ రాపోలు యాదగిరి, మాజీ జెడ్పిటిసి మేతరి యాదయ్య, మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య, సత్తిరెడ్డి, మాజీ సర్పంచులు జంగయ్య, లుర్దయా, మేతరి శంకర్, మాజీ ఎంపిటిసి శ్రీశైలం, వడ్డే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లి పాలే శిశువుకు మొదటి టీకా

## పులిపల్పుల పంచాయతీ కార్యదర్శి చిత్రం రమేష్



మునుగోడు, మేజర్‌న్యూస్ : తల్లి పాలే శిశువుకు మొదటి టీకా అని పులిపల్పుల పంచాయతీ కార్యదర్శి చిత్రం రమేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని పులిపల్పుల గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లి పాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాతృ దేహానికి తల్లి పాల వలన కలిగే లాభాలను వివరించారు. తల్లి పాలను ప్రోత్సహించేలా కుటుంబ సభ్యుల భాగస్వామ్యాన్ని పెంపొందించు కోవాలన్నారు. శిశువు మొదటి ఆరు నెలలు పూర్తిగా తల్లి పాలతోనే పోషించాలనే సూత్రాన్ని పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ ఈశ్వరమ్మ, డి.జాన్సీ, ఆయా సైదమ్మ, గ్రామ పంచాయతీ కార్యదర్శి చిత్రం రమేష్, టీచర్లు పాల్గొన్నారు.

## బీసీల సమస్యలు పరిష్కరించాలని

# డిప్యూటీ సీఎంను కలిసిన బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ్ గౌడ్



మునుగోడు, మేజర్‌న్యూస్ : బీసీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రజాభవన్‌లో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కని శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కలిసినట్లు బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానగంటి విజయ్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు బీసీలకు ఇచ్చిన హామీలను కామారెడ్డి డిక్లరేషన్‌లో పొందుపరిచిన బీసీల అంశాల గురించి వివరించమన్నారు. అదేవిదంగా హైదరాబాద్‌లో బీసీలకు ఐదు ఎకరాలలో మహా త్మా జ్యోతిరావు పూలే విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. పెండింగ్‌లో ఉన్న బీసీ విద్యార్థుల స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని, మహాత్మ జ్యోతిబాపూలే విదేశీ విద్య ఓవర్సీస్ స్కాలర్షిప్స్ 5 వేల మందికి ఇవ్వాలని. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపో వడంతో కోర్సు పూర్తి అయిన విద్యార్థులకు కళాశాల యాజమాన్యాలు ఒరిజినల్ ధృవపత్రాలు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళినట్లు పేర్కొన్నారు.

## పోలేపల్లి గురువయ్యకు

# నివాళులర్పించిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : బోత్తల పాలెం గ్రామానికి చెందిన పోలేపల్లి గురువయ్య గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరమని ఆయన లేని లోటు కుటుంబంలో తీర్చలేనిదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం వాపోయారు. శుక్రవారం బొత్తల పాలెం గ్రామానికి చెందిన దామరచర్ల సిపిఐ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ తండ్రి పోలేపల్లి గురువయ్య గత కొద్ది రోజుల అనారోగ్యంతో అకాల మృతి చెందారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం విచ్చేసి మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. పేదలు బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు పార్టీ



అండగా ఉంటుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. ఆయన వెంట సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు దామరచర్ల సిపిఐ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ పేరుపొంగు సైదులు పోలేపల్లి లక్ష్మయ్య దర్శనం రాజా జేమ్స్ పోలేపల్లి దావీదు తదితరులు ఉన్నారు.

# యాదాద్రి పవర్ ప్లాంట్లో ఇంటిగ్రేటెడ్ టౌన్ షిప్ పనులన శంకుస్థాపన

## – డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు


## – స్వాగతం పలికిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి





మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : శుక్రవారం దామరచర్లలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంత్రులు పర్యటన..ఘన స్వాగతం పలికిన స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ను సందర్శించిన మంత్రులు. అడ్లూరి లక్ష్మణ్,ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోమటిరెడ్డి వెంకటరెడ్డి.శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ప్లాంట్లో నూతనంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ టౌన్ షిప్ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం, మంత్రులు. యూనిట్ – 1ను కమర్షియల్ ఆపరేషన్ డిక్లరేషన్ సిఓడి చేసిన మంత్రుల బృందం. మన మహోత్సవంలో భాగంగా ప్లాంట్‌లో మొక్కలు నాటి మంత్రులు.. అనంత ప్లాంట్ పనుల పురోగతిపై జెన్కో,బీహెచ్ఈఎల్ అధికారులతో సమీక్ష సమావేశం.యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో భూ నిర్వాసితుల సమస్యలను ఆలకించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్లాంట్లో పనిచేసే వారందరికీ వసతి కల్పించేందుకు గృహ నిర్మాణ కార్యక్రమానికి శంకుస్థాపన చేసాం.. ఇప్పటి ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం.. ప్రజా ప్రభుత్వం..భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఆర్ ఓ ఎఫ్ బాధితులకు ఉద్యోగాలు ఇవ్వాలని దృఢ నిర్ణయాన్ని తీసుకున్నాం. అందులో భాగంగా ఇప్పటికే 114 మందికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది..అలాగే స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి విన్నపం మేరకు 246, ఆర్ఓఎఫ్ఆర్ కింద 113 లో కలిపి వాటిని కూడా ఆగస్టు 15 వరకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.. యాదాద్రి పవర్ ప్లాంట్ తో పాటు పులిచింతల భూ నిర్వాసితులందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని మా ప్రభుత్వం ఆలో చన. ప్రజలందరి శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ఈ ప్రజా ప్రభుత్వం పని చేస్తుంది. ప్రజాధనం వృధా కాకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్ణీత సమయానికి పవర్ ప్లాంట్ పూర్తయ్యేలా వెంటపడి మరి పనులు చేపిస్తున్నాం..గత ప్రభుత్వం ప్లాంట్ నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేయడంతో ఎక్కడ పనులు అక్కడే ఆగిపోయాయి. ప్రభుత్వంపై అధిక భారమైనప్పటికీ తమ ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ తీసుకొని ప్రాజెక్టు పనులు వేగవంతం చేశాం..రెండవసారి కూడా ప్రజా అభిప్రాయ సేకరణ నిర్వహించి ఎలాంటి అడ్డంకులు లేకుండా చేయటంలో సఫలీకృతం అయ్యాం..ఇప్పటికే రెండో యూనిట్ ఉత్పత్తి ప్రారంభం కాగా.. మొదటి యూనిట్ ను నేడు ప్రారంభించాము..మిగిలిన మూడు యూనిట్లను వేగవంతంగా పూర్తి చేసి వచ్చే జనవరి 26 నాటికి 4000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి పూర్తిస్థాయిలో ప్రారంభిస్తాం. ఉద్యోగుల, సిబ్బంది కొరకు అన్ని సౌకర్యా లతో ఇంటిగ్రేటెడ్ టౌన్షిప్ ఏర్పాటు శంకుస్థాపన చేసాం.అత్యంత ఉన్నత ప్రమాణా లతో విద్య వైద్యం అందించేందుకు పాఠశాల, వైద్యశాల నిర్మిస్తున్నాం. వైటిపిఎస్ ఉద్యోగులు సిబ్బందితోపాటు సమీప ప్రాంత ప్రజలకు విద్య, వైద్యం అందిస్తాం అని అన్నారు.

# ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవా ఉత్సవం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రంలో యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాల తో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరించుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహోత్సవం ఆలయ అర్చకులు నిర్వహించారు. శుక్రవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా. 18,52,054.

# ప్రధాన అర్చకులు లక్ష్మీ నరసింహ చార్యులు పదవీ విరమణ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట దేవస్థానం ప్రధాన అర్చకులు స్థానాచార్యులు నల్లన్ తీగల్ లక్ష్మీనరసింహాచార్యులు పదవీ విరమణ ఉత్సవ కార్యక్రమాన్ని కొండపైన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం ఈవో ఎస్ వెంకటరావు మాట్లాడుతూ నల్లన్ దీగల్ లక్ష్మీ నరసింహ చార్యులు దాదాపు 46 సంవత్సరాలకు పైగా కొండపైన విధులు నిర్వహించి ఎంతో విలువైన సేవలను అందించారని అన్నారు. ఆయన పదవీ విరమణ చేస్తున్నందుకు కొంత లోటుగా ఉన్నప్పటికీ పదవి విరమణ తర్వాత ఆయన విశ్రాంత జీవనంలో అంతే స్థాయిలో సమాజానికి సేవలు అందించాలని అన్నారు. లక్ష్మీ నరసింహ చార్యులు అర్చకులుగా, ప్రధాన అర్చకులుగా, విశేషమైన సేవలు అందించారని పలువురు అధికారులు కొనియాడారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అధికారులు, సిబ్బంది సాలువాలు పూలమాలలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనరసింహాచార్యులు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి సేవలో తనకు సహకరించిన ఆలయ ఈవోలు, అధికారులు, సిబ్బంది స్థానికులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. స్వామివారి సేవలో సుదీర్ఘకాలం గడపడం తనకెంతో ఆనందాన్ని ఇచ్చిందని ఆయన అన్నారు. కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# రేషన్ కార్డుల మంజూరు పత్రాలు అందజేత



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని బక్క హేముల తండాలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఆదేశానుసారం నూతన రేషన్ కార్డుల మంజూరు పత్రాలను పిఏసిఎస్ చైర్పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డిలు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో రేషన్ కార్డులు ఇవ్వక ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని,మన ప్రజా ప్రభుత్వంలో ప్రజల బాధలు తీరాయని, పేద ప్రజల కడుపు నిన్నిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గడ్డమీది శ్రీనాథ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కేతావత్ మంగత్య నాయక్,లక్పతి నాయక్, నేనావత్ పంతుల,బాల్ సింగ్, దామోదర్ నాయక్, దేవోజి, శంకర్ నాయక్, సైదా, మూడు వీరన్న, పాతులోతు రవి,వెంకన్న, సురేందర్,రవి,మోహన్, దేవరకొండ సాయి పాల్గొన్నారు.

# అధికారుల దర్యాప్తు



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని మాచినపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రం1 లో అంగన్వాడి ఆయా గురువారం బాలుడిని చితక బాదిన విషయమై సిడిపిఓ, మండల అధికారులు శుక్రవారం దర్యాప్తు నిర్వహించారు. అంగన్వాడి కేంద్రాన్ని, బాలుడిని, వారి తల్లి తల్లిదండ్రులను, ఆయాను సంఘటన జరిగిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. నివేదికలను సంబంధిత పై అధికారులకు పంపినట్లు వార్తలు తెలిపారు. పై అధికారుల పరిశీలన అనంతరం అంగన్వాడి ఆయా పై శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ శ్రీవాణి, మండల ప్రత్యేక అధికారి బాలు, ఎంపీడీవో సునీత, అంగన్వాడి సూపర్వైజర్ మంజులత, పంచాయతీ కార్యదర్శి ఉమేష్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### గుట్టలో స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా

# సామూహిక గిరి ప్రదక్షిణ చేసిన భక్తులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో శుక్రవారం స్వామివారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని విశేష పూజలు సంప్రదాయరీతిలో కొనసాగాయి. వేకువ జామునే స్వయంభువులను కొలిచిన అర్చకులు ప్రధానాలయములో స్వామి అమ్మవార్లకు అష్టోత్తర శతఘటాభిషేక పూజలు నిర్వహించారు. ముందుగా 108 కలశాలకు పూజలు నిర్వహించారు. పంచసూక్త పఠనంతో హెూమం నిర్వహించి ఉత్సవ మూర్తులను, ప్రతిష్ఠ అలంకార మూర్తులను అభిషేకించారు. తులసీ దళాలతో సహస్ర నామార్చనలు జరిపారు. స్వామివారి జన్మ నక్షత్రం సందర్భంగా భక్తులు వేకువ జామునే కొండ చుట్టూ గిరి ప్రదక్షిణలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

# బీసీల రిజర్వేషన్ కొరకు రాజకీయ పార్టీలు సమన్వయంతో ఉండాలి




నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్, చట్టసభల్లో 50 శాతం సాధించేంతవరకు దేశంలో, రాష్ట్రంలో రాజకీయ పార్టీలు సమన్వయంతో ఉండాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని విశ్వబ్రాహ్మణ సత్రంలో జరిగిన బీసీ జేఏసీ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ పట్ల రాజకీయ పార్టీలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకోవడం సరికాదని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణలోని అన్ని రాజకీయ పక్షాలు జేఏసీగా ఏర్పాటు చేసుకుని సకల జనుల సమ్మె ద్వారా ప్రపంచానికి ఉద్యమధాటిని చవిచూపించి తెలంగాణ సాధించుకున్నామని ఆ సందర్భంలో కాంగ్రెస్,బిజెపి పార్టీలు సమన్వయంతో పనిచేయడం ద్వారానే తెలంగాణ సిద్ధించిన విషయాన్ని గమనంలో ఉంచుకోవాలని ఆయన గుర్తు చేశారు. బీసీలందరూ ఐక్యమైతే రాజ్యాధికారం సాధించుకోవడం అతిదగ్గరలో ఉందన్న విషయాన్ని అందరూ అర్ధం చేసు కోవాలన్నారు.రాజ్యాధికారం కోసం ఎస్సీలు, బీసీలు, మైనార్టీలు, ఎస్టీలుసిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో బొడ్డు ఎల్లి సుందరయ్య, సరికొప్పుల నాగేశ్వరరావు, గుర్రం మార్కండేయ, కీత భద్రయ్య, సులువ యాదగిరి, ఆకారపు వెంకటేశ్వర్లు, బాల వెంకటేశ్వర్లు, అంబటి నాగేశ్వరరావు, చిలకరాజు శ్రీను, కొమర్రాజు వెంకట్, తమ్మిశెట్టి రాజేష్,గోపిశెట్టి సతీష్, బుడిగె చంద్రయ్య, కొప్పు సోమేశ్వర్, సురోజు వెంకటేశ్వర్లు, లంకలపల్లి శంకరాచారి, ఆవుల కోటి, కాలం సైదులు, గంగాపురం తులసి, భువనగిరి నాగమ్మ, చిలకరాజు చంటి పాల్గొన్నారు.

# సింగారంలో రేషన్ కార్డుల పంపిణీ



మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రజా ప్రభుత్వం అర్హులైన వారికి మంజూరు చేసిన తెల్ల రేషన్ కార్డులు మండలంలోని సింగారం గ్రామానికి చెందిన పలువురు లబ్దిదారులకు మంజూరు అయినాయి. శుక్రవారం గ్రామ పంచాయితీ కార్యాలయంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చండూర్ మార్కెట్ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి, పంచాయితీ కార్యదర్శి కె.గీత, మాజీ సర్పంచులు పోగుల జానకి ప్రకాష్, జిల్లా లక్ష్మమ్మ వెంకటేష్, ఉప్పునూతల రమేష్, గుర్రాల పరమేష్, మాజీ ఉపసర్పంచ్ జంగం రాములు, గ్రామ పెద్దలు కుంభం భూపాల్ రెడ్డి, సోమగాని రమేష్, దేశెట్టి భద్రయ్య, పిట్టల రఘు, కుంభం సురేందర్ రెడ్డి, కారింగు అనిల్, జంగం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# శివన్నగూడ మాజీ సర్పంచ్‌కి పితృవియోగం



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : శివన్నగూడ మాజీ సర్పంచ్ చిట్యాల సబిత యాదగిరి రెడ్డి తండ్రి కొత్తపల్లి జంగారెడ్డి శుక్రవారం ఉదయం పరమపదించారు. అనంతరం పలువురు పుష్పాంజలి ఘటించారు. అంతిమయాత్రలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాపోలు యాదగిరి, మాజీ ఎంపిటిసి గోపాల్, ఆయా పార్టీలకు చెందిన నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# డ్రగ్స్, గంజాయి మహమ్మారిని తరిమి కొట్టండి

## - డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రవి నాయక్, మల్లం మహేష్





మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : డ్రగ్స్, గంజాయి బెట్టింగ్ యాప్స్‌లను నిర్మూలించాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రవి నాయక్ మల్లం మహేష్ కోరారు.భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్త యువ చైతన్య సైకిల్ యాత్రలో భాగంగా శుక్రవారం మిర్యాలగూడ మండలంలోని పలు గ్రామాల్లో యాత్ర వచ్చిన సందర్భంగా పలు ప్రజా సంఘాల నాయకులు స్వాగతం పలికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు సమాజంలో డ్రగ్స్ గంజాయి మాదకద్రవ్యాలు మద్యపానం వల్ల యువత చెడు వ్యసనాల బారినపడి తమ విలువైన జీవితాన్ని కోల్పోతున్నారని అన్నారు.గంజాయి నిర్మూలన ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ల రద్దు చేయాలని గతంలో ఎన్నడు లేని విధంగా గ్రామీణ ప్రాంతాల్లో మారుమూల పల్లెల్లో డ్రగ్స్ గంజాయి యువతను చెడు మార్గంలో పట్టిస్తుందని అన్నారు. డ్రగ్స్ గంజాయి బారిన పడుతున్న యువత సామాజిక బాధ్యతలు మరిచిపోయి అయిపోయింది అనేక అగైత్యాలకు పాల్పడుతూ తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని అన్నారు. పాలక ప్రభుత్వాలు విద్యా ఉపాధి అవకాశాలు కల్పించకుండా నిరుద్యోగ యువతను డ్రగ్స్ గంజాయి మత్తులో మద్యం మత్తులో ముంచుతున్నారని విమర్శించారు. డ్రగ్స్ గంజాయి నిర్మూలించాల్సిన బాధ్యత ప్రభుత్వం పోలీసు యంత్రాంగం తీసుకోవాలని అన్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి యాడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చింది ఇప్పటివరకు ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగాలు కల్పించడం లేదు కేవలం కొన్ని లక్షల ఉద్యోగాలు మాత్రమే భారతి చేసింది నిరుద్యోగ సమస్యపై కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకపోగా నిరుద్యోగ యువతను మతం మత్తులో కులం మత్తులో డ్రగ్స్ గంజాయి మత్తులో ఉండేలా పాలన సాగిస్తుంది. యువతను తమ ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకుంటుంది. యువత సేడు వ్యసనాలకు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సామాజిక చైతన్యంతో సమాజాభివృద్ధికి పాటుపడాలి. రాష్ట్రంలో ఎక్కడ చూసినా డ్రగ్స్ గంజాయి విచ్చలవిడిగా పెరిగిపోయింది దానిని నివారించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం పట్టినట్టు వ్యవహరిస్తుంది లక్షల మంది విద్యార్థి నిరుద్యోగ యువత డ్రగ్స్ గంజాయి బారినపడి తమ యవ్వనాన్ని కోల్పోతున్నారు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి పుల్లెంల శ్రీకర్ మాట్లాడుతూ ఆన్లైన్ బెట్టింగ్ యాప్ల మూలంగా లక్షల రూపాయలు అప్పుల పాలై జీవితాలను కోల్పోతున్న పరిస్థితి ఉందన్నారు.కావున నేటి విద్యార్థులు యువత గంజాయి డ్రగ్స్ బెట్టింగ్ యాప్స్‌లను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సైకిల్ యాత్ర సభ్యులు పుల్లెంల శ్రీకర్,గుండాల నరేష్,కట్ట లింగ స్వామి, మహేష్, సుధాకర్, శశిధర్,రాజేష్, సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

# పెన్‌పహాడ్ నూతన ఏపిఎంగా అంజయ్య

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : పెన్‌పహాడ్ మండల నూతన ఏపీఎంగా దాసరి అంజయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. పెన్ పహాడ్ లో పనిచేసిన ధరావత్ అజయ్ నాయక్ బదిలీపై గరిడేపల్లి మండలం వెళ్ళగా భువనగిరి నుండి పెన్ పహాడ్ కి దాసరి అంజయ్య విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ బాధ్యతగా విధులు నిర్వహిస్తానని తెలిపారు.

# నాయీ పిల్లర్స్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

## - నాయీ ప్రతిభా పురస్కారం

## 2025 అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : ప్రతిభావంతులైన నాయీ బ్రాహ్మణ విద్యార్థులను ఉన్నత విద్య కై ప్రోత్సహించాలి అనే ఉద్దేశంతో నాయీ పిల్లర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నాయీ ప్రతిభా పురస్కారాలు నిర్వహిస్తున్నాం అని నాయీ పిల్లర్స్ ఫౌండేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ నాగవెల్లి ఉపెందర్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎస్ఎస్సి, ఏపీ సెట్ ఎంట్రన్స్ లలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నాయీ బ్రాహ్మణ విద్యార్థులను ఎంపిక చేసి నాయీ ప్రతిభా పురస్కారాలతో సత్కరిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం నాయీ ప్రతిభా పురస్కారం 2025కి ఎంపికైన రాయించి భవ్యను 5000 రూపాయల నగదు బహుమతితో సత్కరించారు.అదేవిధంగా ఇటీవల ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన నేరేడు కొమ్ము మీనా,చిత్తలూరు స్వాతి లను ఘణంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆలగడప గిరిధర్ మాట్లాడుతూ ప్రతిభావంతులైన నాయీ బ్రాహ్మణ విద్యార్థులను ఎంపిక చేసి వారిని నాయీ ప్రతిభా పురస్కారాలతో ప్రోత్సహించడం హర్షణీయం అన్నారు.బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేతి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నత విద్య కై ప్రోత్సహిస్తూ నగదు బహుమతితో చేయూతనిస్తున్న నాయీ పిల్లర్స్ ఫౌండేషన్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు ఎలుగుబెల్లి కృష్ణమూర్తి, నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రాయించి నర్సింహా, ప్రధాన కార్యదర్శి మేడిపల్లి సైదులు,కేతెపెల్లి యాదగిరి,గోలి యాదగిరి, నాగవెల్లి యాదగిరి హనుమంతు,కద్తాల వెంకట్, రమేష్,నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# సన్న చిన్న కారు రైతులకు పశువుల షెడ్లకి కేంద్ర ప్రభుత్వ సహకారం



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : సన్న చిన్న కారు రైతులకు పశువుల షెడ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని మండల పశు వైద్యాధికారి అనంతుల వెంకన్న తెలిపారు.పాడి రైతన్నల అభ్యున్నతి కొరకు కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో భాగంగా ప్రవేశపెట్టిన పశువుల షెడ్ నిర్మాణం లో పాడి రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. పశువుల కు ఎండ వానలకు రక్షణ కల్పించడానికి ఇది చక్కని అవకాశంగా ఉపయోగపడుతుంది అన్నారు. ఈ పథకం కింద 85 వేల నుండి 90 వేల వరకు సబ్సిడీ లభిస్తుంది అని ఆయన తెలిపారు. దీని నిర్మాణంలో బేస్మెంట్, లింటెల్, రూఫ్ లెవెల్ స్థాయిలు ఉంటాయి. నిర్మాణం పూర్తయిన తర్వాత ఈజీఎస్ అధికారులతో పాటు పంచాయతీ కార్యదర్శి లబ్ధిదారులకు అందజేస్తారు. కొన్నిచోట్ల పాడి రైతులు పెట్టుబడి పెట్టి షెడ్డు నిర్మించాలంటే ఆర్థిక స్థోమత లేక వెనకడుగు వేస్తున్నట్టు తెలుస్తుంది అని అన్నారు. పాడి రైతులకు జాబ్ కార్డు, రేషన్ కార్డు తప్పనిసరిగా కలిగి ఉండాలని ఐదు ఎకరాల కంటే తక్కువగా ఉన్న రైతులు అర్హులు. గ్రామపంచాయతీ నుండి అనుమతి పత్రం, పశు వైద్యాధికారి నుండి పశువులు కలిగి ఉన్నట్లు ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా కలిగి ఉండి.ధ్రువీకరణ పత్రాలను సంబంధిత అధికారులకు అందజేసి రాయితీని పొందాలని ఆయన తెలిపినారు. రైతు సోదరులు పశువుల షెడ్ల నిర్మాణం సద్వినియోగం చేసుకోవాలి అని మండల పశు వైద్యాధికారి అనంతుల వెంకన్న తెలిపినారు. ప్రభుత్వాలు ఇస్తున్న రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని. ధ్రువీకరణ పత్రాలను సమకూర్చుకొని సంబంధిత అధికారులకు అందజేయాలని ఆయన తెలిపారు.

# మానవసేవయే.. మాధవసేవ....

## - మున్సిపల్ కమిషనర్ మల్లేశం

## - ఆర్థికంగా ఉన్నవారు నిరుపేదలను ఆదుకోండి

## - గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ





చండూరు, మేజర్‌న్యూస్ : సంవత్సరములు వరకు ప్రతినెల 30 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు గత సంవత్సరం జనవరి నెల ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం శుక్రవారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు 20వ నెల పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా చండూరు మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం లు హాజరై వారు మాట్లాడుతూ నాలుగు పైసలు సంపాదిస్తే అయినవారిని మర్చిపోతున్న నేటి రోజుల్లో తన కండ్ల ముందు పేదరికంతో అల్లాడుతున్న వారికి ఆసరాగా ఉండాలన్న ధ్యేయంతో డాక్టర్ కోడి శ్రీనివాసులు స్థాపించిన గాంధీజీ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని అన్నారు. మానవసేవయే మాధవ సేవ అని నిరుపేదలకు సేవ చేస్తే భగవంతునికి సేవ చేసినట్లు అని అన్నారు. గాంధీజీ ఫౌండేషన్ ఇంకా ఎక్కువ మందికి సేవ చేసే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని, రాబోయే రోజుల్లో ఈ ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవలు పేద ప్రజలకు అందాలని ఆశించారు. కోడి శ్రీనివాసులును ఆదర్శంగా తీసుకొని సమాజంలో ఆర్థికంగా ఉన్న మరికొంతమంది ముందుకు వచ్చి నిరుపేదలను ఆదుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు, మున్సిపాలిటీ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ అరవింద రెడ్డి, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ భార్గవ్ , పులిపాటి రాధిక, బుషిపాక యాదగిరి, బోడ విజయ్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

# పోలేపల్లి గురువయ్యకు నివాళు లర్పించిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

దామరచర్ల, మేజర్‌న్యూస్ : బొత్తల పాలెం గ్రామానికి చెందిన పోలేపల్లి గురువయ్య గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరమని ఆయన లేని లోటు కుటుంబంలో తీర్చలేనిదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం వాపోయారు. శుక్రవారం బొత్తల పాలెం గ్రామానికి చెందిన దామరచర్ల సిపిఐ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ తండ్రి పోలేపల్లి గురువయ్య గత కొద్ది రోజుల అనారోగ్యంతో అకాల మృతి చెందారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం విచ్చేసి మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. పేదలు బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల సిపిఐ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ పేరుపొంగు సైదులు పోలేపల్లి లక్ష్మయ్య దర్శనం రాజా( జేమ్స్) పోలేపల్లి దావీదు తదితరులు ఉన్నారు.

సూర్య
www.suryaa.com



# కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధిత కుటుంబానికి భరోసా



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా మున్సిపాలిటీ మూడో వార్డ్‌కి చెందిన శాగంటీ సైదులు అనారోగ్యం కారణంగా గత నెల 20న స్వర్గస్తులైనారు. కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కుకుడాల ఆంజనేయులు 3000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జి బొంగరాల యేసురాజు, గడ్డం రమణయ్య, నామని సుధాకర్, చిన్న, పొట్టేపాక ఏసు, నాగరాజు, ప్రశాంత్, దాసు, నరేశ్, పాల్గొనడం జరిగింది.

# బీసీ ఉద్యమానికి పెద్ద ఎత్తున్న తరలి వెళ్దాం

## రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఈనెల ఆగస్టు 5, 6, 7వ తేదిలల్లో ఢిల్లీలో జరగబోయే బీసీలకు 42% శాతం రిజర్వేషన్ సాధన ఉద్యమానికి తెలంగాణ రాష్ట్రం నుండి పెద్ద ఎత్తున్న బీసీ బిడ్డలు తరలిరావాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిసిలకు విద్య ఉద్యోగ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% శాతం రిజర్వేషన్లను కల్పించాలనే డిమాండ్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ నెల 5, 6, 7వ తేదీల్లో ఢిల్లీలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేయబోతున్నామన్నారు. ఆగస్టు 5వ తేదీన ఈ సమస్య పై పార్లమెంట్‌లో విపక్ష ఎంపీలతో కలసి పార్లమెంట్ వాయిదా తీర్మానం చేయిస్తామన్నారు. ఆగస్టు 6వతేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేసి కేంద్రం పై ఒత్తిడి తెస్తామన్నారు. ఆగస్టు 7వతేదీన బీసీ బిల్లు ఆమోదం కోసం అందరం కలిసి రాష్ట్రపతిని కలసి వినతి పత్రం అందజేస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రియతమ నేత రాహుల్ గాంధీ ఆలోచనను తెలంగాణ రాష్ట్రంలో ఇంప్లిమెంట్ చేసి తెలంగాణ రాష్ట్రన్నీ దేశంలో రోల్ మోడల్‌గా నిలిపిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఈ తోడు దొంగలైన బిఅరెస్, బిజెపి పార్టీలను డిల్లీలో బొంద పెట్టె విధంగా బీసీ బిడ్డలు తరలిరావాలన్నారు. కావున డిల్లిలో జరగబోయే ఈ బీసీ ఉద్యమానికి తెలంగాణ రాష్ట్ర నుండి బీసీ బిడ్డలు ఢిల్లీకి పెద్దేఎత్తున్న తరలిరావాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పిలుపునిచ్చారు.

# సాయిబాబా ఆలయంలో కుంకుమ పూజలు

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ మండల పరిధిలోని నల్లబండగూడెం సాయిబాబా మందిరం ఆవరణలో రెండవ శ్రావణ శుక్రవారం సందర్భంగా మహిళలతో కుంకుమ పూజలు నిర్వహించారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగిన సామూహిక కుంకుమ పూజలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వ్రతాల అనంతరం భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయ చైర్మన్ నరసింహారావు, అర్చకుడు సాయి శర్మ పాల్గొన్నారు.



# నీట్ పిజి పరీక్షకి ఏర్పాట్లు పూర్తి

## కోదాడలో సన, సూర్యాపేటలో ఎస్.వి.ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్ష

## హాజరు కానున్న 230 మంది అభ్యర్థులు

## జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు



కోదాడ, మేజర్‌న్యూస్ : రేపు జరగనున్న నీట్ పిజి పరీక్షకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. శుక్రవారం కోదాడలోని సన ఇంజనీరింగ్ కళాశాల నందు నీట్ పిజి పరీక్ష ఏర్పాట్లను జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆదివారం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు నీట్ పిజి పరీక్ష జరుగుతుందని, ఉదయం 7 గంటల నుండే పరీక్ష హాల్‌లోకి అనుమతిస్తారని, కోదాడ సన ఇంజనీరింగ్ కళాశాల నందు 50 మంది, సూర్యాపేట ఎస్‌వి ఇంజనీరింగ్ కళాశాల నందు 180 మంది అభ్యర్థులు పరీక్ష కు హాజరుకానున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. కోదాడ సన ఇంజనీరింగ్ కళాశాల నందు పరీక్ష రాసే వారికి 50 కంప్యూటర్లతో పాటు అదనంగా 20 కంప్యూటర్లు సిద్ధం చేసామని, సిసి కెమెరాలు పని చేస్తున్నాయని తెలిపారు. పరీక్ష కేంద్రంలో జామర్లు ఏర్పాటు చేశామని, ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతి లేదని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సూర్యనారాయణ, తహసీల్దార్ వాజీద్ అలీ, కాలేజీ ప్రిన్సిపల్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో మాదిగలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



కోదాడ, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం మాదిగలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ జిల్లాల అధ్యక్షుడు చింత బాబు మాదిగ ప కోరారు. శుక్రవారం కోదాడ పట్టణంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి బాణాల అబ్రహం మాదిగ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా మాదిగలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో అంబేద్కర్ అభయహస్తం పథకంతో ప్రతి మాదిగకు 12 లక్షల రూపాయలు ఇస్తామని నేటికీ ఇవ్వకపోవడం చాలా బాధాకరమన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి పది లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయాలన్నారు. అదేవిధంగా డప్పు, చెప్పు కుట్టుకునే మాదిగలకు 6000 రూపాయలు పెన్షన్ ఇవ్వడంతోపాటు లెదర్ పార్కులను ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మాదిగలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి నాగేశ్వరరావు, కార్యదర్శి బొల్లెపోగు స్వామి, పిడమర్తి బాబురావు, సోమపొంగు శ్రీను, చింతా రాము తదితరులు పాల్గొన్నారు.

# తల్లి ముర్రు పాలు బిడ్డకు మొదటి టీకా

## జిల్లా సంక్షేమ అధికారిని



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : తల్లి ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా గా అభివర్ణిస్తారని జిల్లా సేంక్షేమ అధికారిని దయానందరాణి అన్నారు. శుక్రవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, ఆరోగ్యశాఖ సంయుక్తంగా ప్రభుత్వ జనరల్ హాస్పటల్ సూర్యాపేట ప్రసూతి విభాగంలో తల్లిపాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముర్రుపాల బిడ్డకు అధిక రోగ నిరోధక శక్తిని అందజేస్తాయన్నారు. ప్రభుత్వ జనరల్ హాస్పటల్ సూపరింటిండెంట్ శ్రవణ్ మాట్లాడుతూ ఒక తల్లికి మాతృత్వం అనేది బిడ్డకు పాలు ఇవ్వడంలోనే ఉన్నదన్నారు. ఇటువంటి తల్లిపాలను ఎటువంటి అపోహలకు తావు లేకుండా బిడ్డలకు తప్పకుండా అందించాలని అవి బిడ్డ ముందు భవిష్యత్తుకు ఎంతో ఆవశ్యకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పెడియాట్రిషియన్ శ్రీకాంత్, మహిళా శిశు సంక్షేమ శాఖ సిడిపిఓలు, సూపర్‌వైజర్లు, పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్లు, హాస్పటల్స్ స్టాఫ్ నర్సులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న వందరోజుల ప్రణాళిక కార్యక్రమం



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : మున్సిపాలిటి పరిధిలో వందరోజుల ప్రణాళిక కార్యక్రమం కొనసాగు తున్నది. శుక్రవారం మున్సిపాలిటి పరిధిలోని 11వ వార్డులో వందరోజుల ప్రణాళిక కార్యక్రమంలో ఆయా వార్డుల ప్రజలకు మున్సిపల్ అధికారులు తడిపొడ చెత్త వేరే చేయువిధానం, ఇంటి కంపోస్టు ఎరువు తయారీ విధానంపై అవగాహ న కల్పించారు. డెంగ్యూ,మలే రియా వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించారు. వార్డులో పిచ్చి మొక్కలను మున్సిపల్ సిబ్బంది తొలగించడం జరిగింది. కార్యక్రమంలో వార్డు అధికారులు, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలతో పాటు విద్యార్థుల సమస్యల పై పోరాటం కొనసాగించాలి



హుజూర్‌నగర్ రూరల్, మేజర్ న్యూస్ : ప్రజా సమస్యలతో పాటు విద్యార్థుల సమస్యలపై పోరాటం కొనసాగించాలని బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు రాపోలు నవీన్‌కుమార్, బిఆర్ఎస్వీ జిల్లా నాయకులు బంటు సందీప్‌లు బిఆర్ఎస్వీ నాయకులకు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలను బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు పల్లెపంగ నాగరాజు ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బనకచర్ల జలదోపిడిని విద్యార్థిలోకం అడ్డుకోవాలని, సిఎం రేవంత్‌రెడ్డి, చంద్రబాబునాయుడు చీకటి ఒప్పందాలకు పచ్చజెండా ప్రధాని నరేంద్రమోడీ కుట్రలను ప్రజలకు తెలియజేయాలన్నారు. బనకచర్ల ప్రాజెక్టును ఆపకుండా నిర్మిస్తే విద్యార్థిలోకం చూస్తు ఊరుకోదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్వీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు జింకల భాస్కర్, బిఆర్ఎస్వీ నాయకులు శివనాయక్, షేక్ ఇంతియాజ్, కనుకు జోసేఫ్, సూర్య, వికాస్, లావణ్య, నందిని పాల్గొన్నారు.